సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
బుధవారం 16 ఏప్రిల్ 2025 : పేజీలు 8

### కడపలో యువకుడు

# దారుణ హత్య

### సాధక్ పై కత్తులతో దాడి

### రక్తపు మడుగులో అక్కడిక్కడే మృతి



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ : కడప నగరం పులివెందుల రోడ్డులోని బిల్డప్ సర్కిల్ లో మంగళ వారం రాత్రి దారుణ హత్య జరిగింది. రవీంద్ర నగర్ లో నివాసం ఉంటున్న సాధక్(32) ను ప్రత్యర్థులు కత్తులతో దారుణంగా పొడిచారు. దీంతో సాధక్ అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే తాలూకా సిఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. వివరాలలోకి మిగతా 2పేజీలో

## కడపలో భారీగా

# సెల్‌ఫోన్ల రికవరీ

**రూ. 1.8 కోట్ల విలువైన 602 మొబైల్స్ బాధితులకు తిరిగి అందజేత**

**బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించటంలో ప్రత్యేక చొరవ చూపిన కడప పోలీసులు**



కడప బ్యూరో - మేజర్‌న్యూస్ : కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, మరియు డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్ రికవరీ ఆపరేషన్‌లో సఫలమయ్యారు. సెంట్రల్ యాక్యుప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 602 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. వీటి విలువ సుమారు రూ. 1.8 కోట్ల మేర ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 6 విడతల్లో మొత్తం రూ. 9.2 కోట్లు విలువైన 4670 మొబైల్ ఫోన్లను కడప పోలీసులు రికవరీ చేశారు. ప్రత్యేకంగా నిర్వహించిన ఆపరేషన్ మొబైల్ షీల్డ్ ద్వార అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎంఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ వినియోగించి జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ శాఖ ఈ ఫోన్లను రికవరీ చేసింది. కడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు సెంట్రల్ యాక్యుప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు మిగతా 2పేజీలో



# కడప పీ-4

# ఐటీ హబ్

కడప బ్యూరో - మేజర్ న్యూస్

- కడపలో రిమ్స్ సమీపంలో 10 ఎకరాల్లో ఐటీ పార్క్
- రూ.9 కోట్లతో జీ-3 అంతస్తులతో భవనాలు
- టీహబ్ తరహాలో సౌకర్యాలు
- ఐదు నెలల్లో పూర్తి చేయాలన్న సీఎం బాబు
- నేడో.. రేపో.. టెండర్లు ఆహ్వానం.. ఖరారు..మొదలు

**కడప అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. భవిష్యత్ తరాల గమనాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడపపై ప్రత్యేక దృష్టి సారించారు. కడపను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. కడప పీ4-స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. స్థల పరిశీలన పూర్తయింది. ఇందు కోసం సుమారు రూ.9కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో రిమ్స్ సమీపంలో భవనాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. నేడో..రేపో నిర్మాణ పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉంది. జిల్లా యువతకు, పారిశ్రామిక వేత్తలకు ఎంతో ఉపయోగకరంగా వుండేలా, ప్రత్యేక శిక్షణా సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.**

ప్రపంచం మొత్తం ఐటీ భూమ్ నడుస్తోంది. ఏఐ వెంట ప్రపంచం పరుగులు పెడుతోంది. ఈ క్రమంలో ఐటీ పరంగా మెరుగైన శిక్షణ, స్టార్టప్‌ల రూపకల్పనలో యువత శిక్షణ పొందుతోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఈ శిక్షణ ఎంతో కీలకంగా మారింది. వీటి కోసం జిల్లాకు చెందిన యువత హైదరాబాద్, చెన్నై, మిగతా 2పేజీలో

## కూలడానికి సిద్ధంగా ఉన్న

# భవనం

**పాత శితిలాభవనంతో పాదచారులు, వాహనదారులు భయభ్రాంతులు**

**మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టండి**



పులివెందుల,మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధిలోని పాత గంగిరెడ్డి హాస్పిటల్ మెయిన్ రోడ్ స మీపాన ఒక పాత భవనం కూల డానికి సిద్ధంగా ఉందని పాదచారు లు వాహనదారులు మిగతా 2పేజీలో

## అకాల వర్షాలకు

# నేలకొరిగిన అరటిపంట



**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండ లంలోని, సోమవారం రాత్రి అకాల వర్షా లకు, ఈదుర గాలులకు, గుణకనపల్లె, పెద్దకుడాల, చిన్న కుడాల, రామన్నో తల పల్లె, లింగాల,తదితర గ్రామాల్లో ఉద్యాన పంటలు అరటి, పంట నేలకొరిగాయి. దెబ్బతిన్నడంతో నష్టపోయిన అరటి తోట లను పరిశీలించడానికి లింగాల మండల టీడీపీ నాయకులతో కలిసి తుంగభద్ర ప్రా జెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మాట్లాడుతూ వీచిన ఈదురు మిగతా 2పేజీలో

# కడపలో భారీగా సెల్‌ఫోన్ల రికవరీ

(మొదటి పేజీ తరువాయి)



చేయడం వల్ల ఐఎంఈఐ ఆధారిత ట్రాకింగ్ మరియు డేటా అనలిటిక్స్ పద్ధతుల ద్వారా ఫోన్లు త్వరితగతిన రికవరీ చేశారు. మొబైల్ రికవరీ విషయంలో రాష్ట్ర స్థాయిలో కడప జిల్లా మంచి ప్రగతి సాధించినట్లు తెలిపారు. సైబర్ మోసాల నుండి రక్షణ కోసం, అపరిచిత వీడియో కాల్స్ లేదా ఫిషింగ్ కాల్స్, ఇమెయిల్స్‌కు ప్రతిస్పందించ వద్దనీ సూచించారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలి. అదేవిధంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా అధునాతన సాంకేతికతను వినియోగించి సురక్షితంగా రికవరీ చేయబడుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలి. సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాలి. ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆర్థిక యాప్‌లకు, అప్లికేషన్ లను 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలి. మొబైల్ పోయిన తక్షణమే గూగుల్ / ఆపిల్ ఐడి, బ్యాంకింగ్ యాప్స్, వాట్సాప్, మెయిల్, సోషల్ మీడియా వంటి వాటి యొక్క పాస్‌వర్డ్లు మార్చుకోవాలని తెలిపారు.

**సైబర్ క్రైమ్ బృందం ప్రతిభ..**

కడప సైబర్ క్రైమ్ టీం ఆధ్వర్యంలో, మొబైల్ ఫోన్ల రికవరీకి సంబంధించిన డిజిటల్ ఫోరెన్సిక్స్ ఆధారిత సాంకేతికతను ఉపయోగించడంతో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ, ఈ రికవరీ ఆపరేషన్‌లో ముఖ్యంగా పనిచేసిన ఇన్స్పెక్టర్ ఏ.మధు మల్లేశ్వర రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది శ్యాం ప్రసాద్ రావు, పి.నరహరి, కె. శ్రీనివాసులు, అమర్నాథ్ రెడ్డిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# కడప పీ4 స్టార్టప్

(మొదటి పేజీ తరువాయి)

బెంగుళూరు వంటి నగరాలకు వెళ్ళి లక్షలు ఫీజులు చెల్లించి శిక్షణ పొందుతున్నారు. అక్కడే స్థిరపడుతున్నారు. కానీ ఎంతో మంది ప్రతిభావంతులైన యువత ఉన్నా సరైన ఆర్థిక స్తోమత లేక రాణించలేకపోతున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడపలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అదే దృక్పతంతో ఉన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కూడా కడపలో ఐటీ పార్కుపై గురి పెట్టారు. దీంతో వెంటనే స్థల పరిశీలన, ప్రభుత్వ అనుమతి, నిధుల కేటాయింపు వేగంగా జరిగిపోయాయి. గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కడపలో ఐటీ పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి(వాసు)లు, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించి రిమ్స్ సమీపంలోని రామక్రిష్ణమఠం వద్ద ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఖరారు చేశారు. ఈ స్థలం ఐటీ పార్కు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం హార్ట్ ఆఫ్ సిటీగా మారుతోంది. రిమ్స్‌తో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూలు, రామక్రిష్ణమఠం, హైదరాబాదు పబ్లిక్ స్కూలు, కేంద్రీ విద్యాలయం, సింగపూర్ టౌన్షిప్, రింగ్ రోడ్డు.. ఉండటంతో ఈ ప్రాంతానికి ప్రాధాన్యం పెరిగింది. ఈ నేపథ్యంలో ఈ స్థలం ఐటీ పార్కుకు అనుకూలంగా ఉంటుందని కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. దీంతో సీఎం చంద్రబాబు వెంటనే ఆమోదం తెలిపారు.

**రూ.9 కోట్ల నిధుల సమీకరణ..**

ఈ ఐటీ హబ్ భవన నిర్మాణానికి రూ.9 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. 26 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ-3 తరహాలో నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు వివిధ మార్గాల్లో కలెక్టర్ నిధులను సమీకరిస్తున్నారు. హైదరాబాద్ టీహబ్ తరహాలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భవనంలో సమావేశ గదులు, ఎగ్జిక్యూటివ్ క్యాబిన్లు, 250 మంది ఐటీ నిపుణులు పనిచేసేలా అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించనున్నారు. ఇందులో శిక్షణతో పాటు స్టార్టప్ ఆవిష్కరణలు, వ్యాపారాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలకు వేదిక అయ్యేలా తీర్చిదిద్దనున్నారు. కాగా కడప ఐటీ హబ్‌ను 'టాటా ఇన్నోవేషన్ హబ్'తో అనుసంధానం చేస్తారనే ప్రచారం సాగుతోంది. అదేవిధంగా సీఎం చంద్రబాబు దావోస్‌లో కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాల మేరకు ఐటీ కంపెనీలను కడపకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఐటీ కేంద్రానికి కడప పీ4 అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. దీని నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐదు నెలల్లో నిర్మాణం పూర్తయ్యేలా గడువు నిర్దేశించారు. ప్రధానంగా ఇక్కడ యువతకు ట్రైనింగ్ ఇవ్వడం, ఎకో సిస్టం డెవలప్ చేయడం, కంపెనీకి అవసరమైన శిక్షణ ఇస్తారు. ఏదిఏమైనప్పటికీ కడప ఐటీ పార్కు జిల్లా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని సమాకంలో పూర్తి చేసి రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పవచ్చు.

## రోడ్డు విస్తరణలో పలు రూములు తొలగించకపోవడం వెనుక ఆంతర్యమేమిటి - వైసీపీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు రోడ్డు విస్తరణలో పలు రూములు తొలగించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని మండల జడ్పీటీసీ మెంబర్, కడప జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జేష్టాది శారదా, ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. ఈ విషయమై వారు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మైదుకూరు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ఆర్టీసీ కొత్త బస్టాండ్ ముందు ఉన్నటువంటి ఓ కాంప్లెక్స్ (డిసిఎస్ఆర్ లాడ్జ్ ఎదురుగా) కు చెందిన రూములు రోడ్డు విస్తరణ కు అడ్డుగా ఉన్నాయని అధికారులు రూములు పడగొట్టడానికి మార్కింగ్ వేసి, ఆ రూములను రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అధికారులు డెమోలిస్ చేయకుండా ఆ రూముల యజమానితో ఒప్పందం కుదుర్చుకొని రోడ్డు పనులు చేస్తున్నారని వివరించారు. ఈ వ్యవహారం లో భాగంగా మైదుకూరు రోడ్డు విస్తరణ లో మార్కింగ్ ఉన్న మిగతా రూముల యాజమానుల వద్ద నుండి రోడ్డు విస్తరణ లో ఎక్జిక్యూటు చేసే అధికారులు ప్రజల నుండి డబ్బు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలిసిందన్నారు. అంతే కాకుండా ఆ కాంప్లెక్స్ ను డెమోలిస్ చేయకుండా ఉండటానికి అధికారులు కాంప్లెక్స్ యాజమాని రాజకీయ



ఒత్తిళ్లకు గురయ్యి లక్షల రూపాయలు తీసుకున్నట్లు తెలిసిందని, ఈ మేరకు నాకు ప్రజల వద్ద నుండి తమకు ఫిర్యాదులు అందాయని వివరించారు. కావున అధికారులు విచారణ జరిపి, ఆ కాంప్లెక్స్ ను డెమోలిస్ చేసి రోడ్డు విస్తరణ పనులు స్వయంగా జరగటానికి సంబంధిత అధికారులను ఆదేశించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్ రెడ్డి, మన్నె సత్యం, వైసీపీ నాయకులు కల్లూరు నాగేంద్ర రెడ్డి, గోటూరు వెంకటేష్, తదితర వైయస్‌ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు - నేలకొరిగిన అరటిపంట

(మొదటి పేజీ తరువాయి)

గాలులకు రైతన్నలను కోలుకునిదెబ్బతీసింది,అరటి చెట్లు నేల కూలడంతో చాలా బాధాకరం ఆయన అన్నారు.నష్టపోయిన రైతాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులను అన్ని విధాల ఆదుకునేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు.నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులను అధికారులతో పరిశీలించి నష్ట పరిహారం అందజేస్తంమని హామీ ఇచ్చిన మారెడ్డి జోగిరెడ్డి, ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇంచార్జ్ ఎమ్మనూరు,విశ్వనాథ రెడ్డి, కడపజిల్లా టీడీపీ కార్యదర్శి గడ్డం అమర్,రాఘవ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, విహెచ్ఎ,గోపి,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న భవనం

(మొదటి పేజీ తరువాయి)

భయబ్రాంతులకు గురి కావడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు విన్నవించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు వాపోతూ ప్రతినిత్యం పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపాన ఉన్న పాత బిల్డింగ్ పక్కన ఉన్నటువంటి సందులో ఎక్కువగా పిల్లలు వాహనదారులు సంచరిస్తూ ఉంటారని , ప్రతిరోజు ఎంతో రద్దీగా ఉన్నటువంటి మెయిన్ రోడ్డు నుండి అటువైపు ఎక్కువగా ఉదయం లేచినప్పటి నుండి సంచరిస్తూ ఉంటారని,అపాత భవనం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని, అంతేకాకుండా ఈ మధ్యకాలంలో చిన్నపాటి వర్షాలు కూడా కురుస్తున్నాయని ఆ వర్షాలకు కూడా కూలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని, ఆ బిల్డింగ్ వైపు ఓనర్లు పట్టించుకోవడంలేదని, ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే ప్రజలు పలు ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ పాత బిల్డింగ్ పై దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు.

## హైర్ బస్ డ్రైవర్ చక్రవర్తి కుటుంబానికి ఆర్థిక సహాయం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రమాదంలో మరణించిన హైర్ బస్సు డ్రైవర్ చక్రవర్తి కుటుంబానికి డ్రైవర్స్, క్లీనర్స్ కలిసి మంగళవారం నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించారు. ప్రొద్దుటూరు హైర్ బస్ ఓనర్లు, మేనేజర్లు, డిపో డ్రైవర్‌లు, క్లీనర్లు చందాల రూపంలో 32వేలు నగదు, రెండు పాకెట్ల బియ్యం మరియు నిత్యవసర సరుకులు చక్రవర్తి సతీమణికి అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజనాల నరేష్, తిట్ల సల్మాన్, శ్రీనివాస్ యాదవ్, తిట్ల డేనియల్, ప్రొద్దుటూరు మైదుకూరు డిపో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత యూనిట్లు సద్వినియోగం చేసుకోండి

### ఎంపీడీవో మహబూబ్ బి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** 2025 - 26 సంవత్సరానికి యస్సీ కార్పోరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు అందించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో పత్రికల విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 14-04-2025 నుండి 10-5-2025 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని ఇందులో పాసింజర్ (4 వీలర్), గూడ్స్ ట్రక్ (4 వీలర్), బర్రెలు, గొర్రెలు, ఆవులు, కూరగాయల అంగడి, పాల డైరీ, కిరాణా/ఫ్యాన్సి షాప్, మినీ డైరీ బిజినెస్, మినీ రైస్ మిల్స్. ట్రాక్టర్ మరియు శారీ పాలిషింగ్ మీద 16 రకాల యూనిట్స్ ఉన్నవి. కావున లబ్దిదారులు ఈ, అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన వలసినదిగా ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు .

# కడపలో యువకుడు దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

వెళితే కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్ర నగర్ లో లేబర్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు, బిల్టప్ సర్కిల్ సమీపంలో వైన్ షాప్ ఎదురుగా ఈ హత్య చోటుచేసుకుంది. హత్యకు పాల్పడిన వ్యక్తి సాదక్ ను కత్తితో చేతికి, గొంతుకు పొడిచి తీవ్ర గాయాలు చేయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కడప తాలూకా ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన సాదక్ పది నెలల కిందట తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసులో ముద్దాయిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు, దీంతో ఈ హత్యకు గల కారణాలను ఈ కోణంలో ఏమైనా ఉండవచ్చుమోనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించి హంతకుడు గురించి వెతుకుతున్నారు. మృతిచెందిన సాదక్ మృతదేహాన్ని కడప రిమ్స్ పోలీస్ హాస్పిటల్ కు పోలీసులు తరలించారు, ఈ ఘటనపై పోలీసులు తీవ్రంగా విచారణ కొనసాగిస్తున్నారు.

## వెలుగులోకి 16వ శతాబ్దం నాటి వీరగల్లు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి వారిపల్లి గ్రామంలో 16 శతాబ్దం కాలం నాటి వీరగల్లును వెలుగులోకి తెచ్చినట్టు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరగల్లు విగ్రహంలో వీరుడు కుడి చేతిలో కత్తి, ఎడమ చేతిలో సంగీత వాయిద్య పరికరాన్ని పట్టుకొన్నట్లు ఉందని చెప్పారు. విగ్రహం పై భాగంలో కొన్ని జంతువులుచిత్రీకరించబడ్డాయన్నారు. వీరుని యొక్క క్రింది భాగంలో ఒక రేసు కుక్క చెక్కబడి ఉందని తెలిపారు. గ్రామం పై ఏదేని దాడి జరిగినప్పుడు ఆ దాడిని ప్రతిఘటించి వీరమరణానికి గుర్తుగా ఈ వీరగల్లు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ వీరుడు శైవ భక్తుడు. వీరమరణం పొందక ముందు తన ఎడమ చేతిలో ఉన్న సంగీత వాయిద్య పరికరాన్ని ఆడిస్తూ, శివుని గురించి ప్రార్థిస్తూ తన్మయత్వం చెంది నాట్యం చేస్తున్నట్లుగా వీరగల్లు ఆనాటి కాలంలో చెక్కబడిందని ఆయన వివరించారు. ఈ వీరగల్లు విగ్రహం గురించి శెట్టివారిపల్లె గ్రామస్తులు కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, కొప్పర్తి పార్థసారధి రెడ్డి (అమెరికా సాఫ్ట్వేర్ ఇంజనీర్) తనకు సమాచారం అందించారన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల్లో భూమిలో ఉన్న ఈ వీరగల్లు విగ్రహాన్ని కొప్పర్తి బాలసుబ్బారెడ్డి అనే వ్యక్తి బయటకు తీసి పూజలు చేయటంతో వర్షాలు పడేవన్నారు. శెట్టివారిపల్లె గ్రామం ప్రముఖ దంత వైద్య నిపుణులు కొప్పర్తి నారాయణరెడ్డి స్వగృహం ఎదురుగా ఈ విరగల్లు విగ్రహం ఉందని తెలిపారు. విగ్రహం గురించి ప్రముఖ స్తపతి ,వాస్తు శిల్ప కళా వచస్పతి ఈమని శివనాగిరెడ్డికి తెలుపుగా ఆయన ఇది 16వ శతాబ్దం కాలం నాటిదని స్పష్టం చేశారని రచయిత చెప్పారు.

## కందుల శివానందరెడ్డి చిరస్మరనీయుడు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జీవరాసులలో మానవ జన్మ చాలా గొప్పదని అటువంటి జీవితంలో శివా నంద రెడ్డి చేసిన సేవలు మరువలేనివని అందుకే ఆయన చిరస్మరనీయుడని పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లోని కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐలో కందుల శివానందరెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శివానందరెడ్డి చిత్ర పటానికి అహుతులు సిబ్బంది విద్యార్థులు పుష్పాంజలి తో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో తులసిరెడ్డి మాట్లాడుతూ శివానందరెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పదని మితభాషి అని నిగర్వి అని కొనియాడారు. ఏ పార్టీ లో వున్న ఉన్నత స్థానం లో వున్నారని అజాత శత్రువు అని పేర్కొన్నారు. విద్యా వ్యాపార పారిశ్రామిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం అని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక మానదని అయితే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు నిలుపుకోవాలని అందుకే శివానందరెడ్డి చిరస్మరనీయుడని తులసిరెడ్డి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాదరావు మాట్లాడుతూ అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు అని అటువంటి సంస్థ లో వున్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. కళాశాలల యాజమాన్యంలలో శివానందరెడ్డి ప్రత్యేక స్థానం అని కొనియాడారు. ఇంకాటి. వెలమ వారి పల్లి మాజీ సర్పంచ్ రహీం అమర్ నాథ్. ప్రభాకరనాయుడు. విజయభాస్కర్. చంద్రశేఖర్ ఉత్తమ రెడ్డి. వెంకటరెడ్డి. మార్కయ్య. ఆది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ కాలనీలో గల వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చింతకుంట పాఠశాల సందర్శన



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలం, చింతకుంట గ్రామపంచాయతీ లోని ఎంపీయుపి స్కూల్, అంగన్వాడి స్కూల్, ఉపాధి పనులు, ఎస్ డబ్ల్యూ పిసి,లను సందర్శించి, పర్యవేక్షించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందరెడ్డి తెలిపారు. అలాగే చింతకుంట కొండలోని ప్రాచీన శివాలయం, అలాగే ఆదిమానవుల గీసిన రేఖా చిత్రాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు , పాల్గొన్నట్లు వివరించారు.

# తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం

### వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి లో తాగునీటి సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు . వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మంగళవారం వేంపల్లి పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామంలో కొత్త బోరు పాయింట్ కోసం ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా చింతలమడుగు పల్లె లో కొత్త బోరును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించేందుకు పంచాయతీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. నీటి సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు.

## ఇళ్ళు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న వారికీ అనుబంధ పత్రాలు ఇవ్వండి

### తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ళు మంజూరుకు అవకాశం కల్పిం చారని అట్టి పేదలకు నిర్మాణానికి కావాల్సిన అనుబంధ పత్రాలు ఇవ్వాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ రామనపల్లి,చెన్నూరు ప్రజలకు ఎన్నో సంవత్సరాల నుండి వారి వారి స్థలాలలో నివాసం ఉన్నారని అనుభవం చూసి అనుబంధ పత్రాలు ఇవ్వాలని కోరారు.ప్రజలకు దాదాపుగా ఇంటి పన్నులు,కరెంటు బిల్లులు ఉన్నాయని సంబంధిత వీఆర్వో తో సమాచారం సేకరించి నివాస అనుబంధం పత్రాలు ఇస్తే పేదలు ఇళ్ళు నిర్మించుకునే కల సహకారం అవుతుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు సంక్షేమము,అభివృద్ధి చేయాలని కష్టపడుతున్నారని అధికారులు ప్రజలకు సకాలంలో సహకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.గతంలో గృహం మంజూరు కానీ వారు ప్రభుత్వ హౌసింగ్ శాఖ ద్వారా ఇళ్ళు నిర్మించుకోవాలని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేంపల్లి అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి అగ్నిమాపక కేంద్రంలో ఈనెల 14వ తేది నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె అగ్నిమాపక కేంద్రాధికారి శివరామిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం వేంపల్లెలోని 4 రోడ్ల కూడలిలో, హనుమాన్ జంక్షన్లో, ఎన్టీఆర్ సర్కిల్లో తదితర ప్రాంతాల్లో నీటిని స్ప్రే చేస్తూ మంటలను ఏ విధంగా అదుపు చేయాలని, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.పలు నీటి విన్యాసాలు ప్రదర్శన ట్రైల్ చేసి చూపించారు. అనంతరం అగ్నిప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కడప రిమ్స్‌లో ఉన్న న్యాయ విజ్ఞాన సదస్సు




**కడప టౌన్ - మేజర్‌న్యూస్ :** కడప నగరం రిమ్స్ ఆవరణం లో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మంగళవారం విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ను ప్రవేశపెట్టినది, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, మానసిక వ్యక్తుల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, మందులను సకాలంలో వాడి వ్యాధి తీవ్రతను తగ్గించుకోవాలి, పరిసరాలను, జీవన పరిస్థితుల భద్రత, భద్రత ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఆహారం మరియు మౌలిక సదుపాయాలను, వార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు, తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరిండెంట్ డాక్టర్ వెంకట రాముడు, డాక్టర్లు వంశీకృష్ణ సురేష్, సాహిద్ భాష, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, మనోబంధు ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ శివారెడ్డి, మనోబంధు ఫౌండేషన్ అడ్వైజర్ మెంబర్ డాక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

### ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై కొండారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.**

పోరుమామిళ్ల పట్టణంలోని గాండ్ల వీధికి చెందిన చాటుకొండు రాధాకృష్ణ (79 సం"లు) కు 14వ తేదీ రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం మరియు రెండు మోకాళ్ళకు గాయాలు అయినందున కడప రిమ్స్ కు తరలించారు. అనంతరం రాధాకృష్ణ చికిత్స పొందుతూ 15వ తేదీ అర్ధరాత్రి చనిపోయినట్లు అతని కుమారుడు చాటుకొండు వెంకటేశ్వర్లు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**పాస్‌పోర్టు పోయినది**

వైఎస్ఆర్ జిల్లా కడప నగరం, నాగరాజుపేటకు చెందిన ఆర్.నాగేంద్ర అను నాకు సంబంధించిన H7939476 పాస్ పోర్టు పోయినది. నేను ఈ నెల 10వ తేదీన ఇంటి నుండి జిరాక్స్ షాక్ బైక్‌లో వెళ్తుండగా నా పాస్‌పోర్టు పోయినది. దొరికినచో ఈ క్రింది ఇవ్వబడిన అడ్రస్‌కి తెలియచేయగలరు.

అడ్రస్ : రాయచోటి నాగేంద్ర
తండ్రి రాయచోటి సిద్ధయ్య
2/ 955, నాగరాజు పేట, కడప.
సెల్ : 7780453316

**KAMALAPURAM NAGAR PANCHAYAT**

'e' Procruument Tender Notice No. 05/2024-25 Dt: 15-04-2025
Distict Mineral Foundation Trust Grant 2024-25

| | |
|---|---|
| Est.Cost (1 work) : 126.00 Lakhs | |
| Bid Document Downloading Start Time | : 16.04.2025 @ 10.00 A.M. |
| Bid Document Downloading end date | : 03.05.2025 @ 4.00 P.M. |
| Last date / Time of receipt of Tender | : 03.05.2025 @ 5.00 P.M. |

**Contact :** Commissioner, Kamalapuram Nagar Panchayat : 9849574990
Further details can seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in
Municipal Assistant Engineer : Contact No.9441096615

Commissiner,
Kamalapuram Nagar Panchayat

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా న్యాయస్థానంను ఆశ్రయించాము



**కడప టౌన్ - మేజర్ న్యూస్:** వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష తెలిపారు. మంగళవారం కడప నగరంలోని ఆయన నివాస కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు అమెంబ్మెంట్ బిల్ 2025 రాజ్యాంగ వ్యతిరేకం. ఆర్టికల్ 13,14,15, 21,25,26, 29,30 300-ఎ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కలరాసారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని చెప్పారు. 16 వ తేదీ దీనికి సంబంధించి హియరింగ్ కు వస్తుంది.. ఆరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున వాదనలు వినిపిస్తారు. మొదటి నుండి ఈ బిల్లుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేసింది. పార్లమెంట్ లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వైఎస్ఆర్సీపీ ఎంపీలకు విప్ కూడా జారీ చేశారు. తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై టీడీపీ దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు నాలుకల ధోరణి.. రెండు కళ్ళ సిద్ధాంతం ఎవరిది అనేది.. ఏ పార్టీ అనేది ప్రజలకు అందరికీ తెలుసు. ఇప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పై దుష్ప్రచారం మానుకోవాలి. ఈ చట్టంలో సవరణలు చేసేలా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎక్కడా బిల్లులో చంద్రబాబు సవరణలు జరగలేదని ఎస్.బి.అంజాద్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, జహీర్,డిష్ జిలాన్, మహమ్మద్ షఫీ, అస్మతుల్లా ఖాన్, నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జాఫుల్లా, నాయకులు జమీల్, రిజ్వాన్, రాయల్ బాబు, డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, అక్బర్ అలీ, ఎండి అబ్దుల్లా, మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, అబ్దుల్ సుభాన్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలలో వాహనాలు స్వాధీనం సీఐ రోషన్



కమలాపురం, మేజర్న్యూస్ : కమలాపురం సర్కిల్ పరిధిలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు డీఎస్పీ వెంకటేశ్వరుల పరివేక్షణలో బీడీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కమలాపురం టౌన్ చుట్టుపక్కల ఆకస్మిక తనిఖీలు చేపట్టామని సిఐ రోషన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, కమలాపురం సర్కిల్ పరిధి లో అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించుటలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ,. విద్యాసాగర్, వల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ, పెద్ద ఓబన్న, వారి సిబ్బంది కమలాపురం టౌన్ నందు గల బీడీ కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీ మరియు కమలాపురం టౌన్ చుట్టుపక్కల గల ఇతర అనుమానిత ప్రదేశాల నందు కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా ఆకస్మిక తనిఖీ లు చేపట్టి, అనుమానిత వ్యక్తులను విచారించమన్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 06 మోటార్ సైకిళ్లను, 01 బొలెరో క్యాంపర్ను, 01 ప్యాసింజర్ ఆటోలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించామన్నారు. ప్రజలు తమ పిల్లల పట్ల బాధ్యత కలిగి ఉండి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని మంచి మార్గంలో పెంచి ప్రయోజకులను చేయవలసిందిగా తెలిపామన్నారు , చెడు అలవాట్లు లేదా చెడు సావాసాల బారిన పడకుండా తమ పిల్లలను కాపాడుకోవలసిందిగా మరియు తల్లిదండ్రులు కూడా తమ కుటుంబం పట్ల బాధ్యతగా ఉండి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు , మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, గంజా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వాటి గురించి తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా మరియు ప్రజలు తమ ఇంటిని వదిలి వెళ్లే సమయంలో ఇంటిలో బంగారు, నగదు మరియు ఇతర విలువైన వస్తువులు ఉంచకుండా మరియు దొంగతనం జరగకుండా ఉండుటకు తగు జాగ్రత్తలు తీసుకొని అదే సమయంలో భద్రత దృష్ట్యా సి సి,కెమెరాలను ఏర్పరచుకొని తెలిపారు ఆడవారు తాము ధరించిన బంగారు నగలు స్నాచింగ్ జరగకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసువారికి సహకరించవలసిందిగా తెలిపామన్నారు మీ ఏరియాలలో ఎవరైనా అనుమానితంగా సంచరిస్తే వెంటనే కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ 9121100529 లేదా కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ, 9121100532 కు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రైల్వే లైన్ పనులను రైతులకు అనుకూలంగా చేపట్టాలి



**యర్రగుంట్ల, మేజర్న్యూస్:** మండలం నిడుజువ్వి రెవెన్యూ గ్రామం నందు నూతనంగా చేపడుతున్న రైల్వే లైన్ బైపాస్ నిర్మాణ పనులు రైతుల వ్యవసాయ భూముల్లో పోవడంతో వ్యవసాయ పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులకు ఇబ్బందులు లేకుండా రైల్వే లైన్ పనులు చేయించాలని ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసిన నిడుజివ్వి గ్రామ రైతులు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేస్తున్న రైల్వే లైన్ మాజీ జమ్మలమడుగు శాసన సభ్యులు డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి రాతి గని నుంచి పొట్లదుర్తి పొలాల వరకు పోవుచున్నది. ఈ రైల్వే లైన్ వలన రైతులు వ్యవసాయ భూమిలోకి వెళ్ళడానికి దారిలేక ఇబ్బందులు పడవలసి వస్తుంది, అంతే కాక రైతులకు జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుంది, అలాగే చాలా మంది రైతుల పొలాలలో ఈ రైల్వే లైను అడ్డముగా పోవడం వలన వ్యవసాయ పనులు చేసుకొనుటకు కష్టతరం అవుతుంది. ప్రస్తుతం ఉన్న నంధ్యాల - యర్రగుంట్ల రైల్వే లైన్ వలన మేము అనేక ఇబ్బందులు పడటము జరుగుతున్నది. ఇక కొత్తగా నిర్మించాలని అనుకుంటున్న ఈ రైల్వే లైన్ వలన రైతులకు ఎక్కువ ఇబ్బందులు ఎదురు అవుతాయి అని ఈ విషయం పై వెంటనే తగు చర్యలు తీసుకొని ఈ కొత్త రైల్వేలైను ను రైతులకు ఇబ్బంది కలగకుండా మార్చవలసిందిగా ఎమ్మార్వో కి వినతిపత్రం రూపంలో కోరడం జరిగినది అని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడుజువ్వి రైతులు పాల్గొనడం జరిగినది.

# ఆర్థిక మంత్రితో శ్రీనివాస రెడ్డి భేటీ



**కడప - మేజర్న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో విజయవాడ సచివాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి భేటీ అయ్యారు. ఆయన తోపాటు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరద రాజుల రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపు కోసం చర్చించడం జరిగింది. పలు ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ మాట్లాడుతూ.. త్వరలోనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

# కెసికెనాల్ను అభివృద్ధి చేయాలి

## మంత్రిని కలిసిన రామచంద్ర రెడ్డి



**రాజుపాళెం,మేజర్న్యూస్:** ఈ ప్రాంతంలోని కెసికెనాల్ను అభివృద్ధి చేస్తే ఆయకట్టు రైతులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని కెసికెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు మంగళవారం అమరావతిలోని సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో కెసి కెనాల్ ను అభివృద్ధి చేయాలని కోరారు ఈ సందర్భంగా ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రికి సన్మానం చేశారు గత టిడిపి హయాంలో కెసికెనాల్ అభివృద్ధి జరిగిందని ఆ తర్వాత కాలువల అభివృద్ధికి నోచుకోలేదన్నారు ఆయకట్టు పరిధిలో అక్కడక్కడ కాలువలకు మరమ్మత్తులు రోడ్లు తదితర అభివృద్ధి పనులతో పాటు చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అన్య మతస్తుల వాల్ పోస్టర్లపై ఫిర్యాదు



**బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ :** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పరిసర ప్రాంతాలలో గత రెండు రోజులుగా అన్య మతస్తులవారు ఇతర మతాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు అతికించడంపై భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారి మఠం శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు సంబంధించిన ప్రదేశాలలో అన్య మతస్తులవారు వాల్ పోస్టర్లను అతికిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. హిందూ దేవాలయాల పరిరక్షణ కొరకు అధికారులు పనిచేయాలన్నారు గత రెండు రోజులుగా బ్రహ్మంగారిమఠం పరిసర ప్రాంతాలలో అన్య మతస్తుల సంబంధించిన వారు వాల్ పోస్టర్లు అతికించి హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి భక్తుల మనోభావాలకు భంగం కలిగే విధంగా ప్రవర్తించిన వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు ఇకనుండి బ్రహ్మంగారి మఠం పరిసర ప్రాంతాలలో ఎలాంటి అన్ని మతస్థల ప్రచారాలు జరిగిన వారిపై తక్షణం చర్యలు తీసుకునే విధంగా అధికారులు కృషి చేయాలనన్నారు వారి వెంట మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మైదుకూరు మండల అధ్యక్షులు దేవేందర్ మాజీ అధ్యక్షులు రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య అంకిరెడ్డి రమణ,ఆకుల శివ తదితరులు ఉన్నారు

# సుందరయ్య కాలనీ. రిక్షా కాలనీ నందు పోలీసులు కార్డెన్ సర్చ్ ఆపరేషన్..!

సరైన పత్రాలు లేకపోవడంతో 5 వాహనాలు సీజ్..
డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, అర్బన్ సీఐ రాజగోపాల్,
అర్బన్ ఎస్సై సత్యనారాయణ..





**బద్వేల్, మేజర్న్యూస్:** కడప జిల్లా ఎస్పీ, ఇ.జి.అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ యం.రాజగోపాల్, ఎస్.ఐ.లు యం. సత్యనారాయణ, బి కోడూరు ఎస్.ఐ. కె.సి. రాజు బద్వేల్ రూరల్ ఎస్.ఐ. కె.శ్రీకాంత్ అట్లూరు ఎస్.ఐ. రామకృష్ణ, సిబ్బందితో కలిసి మంగళవారం బద్వేల్ టౌన్ లోని సుందరయ్య కాలనీ మరియు రిక్షా కాలనీ నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్లొ భాగంగా పలు వాహనాలు తనిఖీలు చేపట్టగా వాహనాలకు సంబంధించి సరియైన రికార్డ్స్ లేకుండా ఉండడంతో 5 వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించినట్లు వారు తెలిపారు. కాలనీలో నివాసం ఉంటున్న పాత నేరస్తులు సస్పెక్ట్ లు, రౌడీ షీటర్ ఇండ్లలో తనిఖీలు చేసి కాలనీలలో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. అలాగే మట్కా మరియు గ్యాంబ్లింగ్, అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి గురించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి మహిళలు,చిన్నపిల్లలపై జరిగే అగత్యాలు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మీ కాలనీ ఏరియాలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన ఏదైనా సమాచారం ఉన్న యెడల పోలీసులకు 112 ఫోన్ చేసి తెలియజేయవలెనని చెప్పడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ హొంగార్డ్లు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా గ్రామీణ రోడ్లు

## - పట్టించుకోని అధికారులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల పరిధిలోని ఒక గ్రామం నుంచి మరొక గ్రామంలోకి వెళ్లే గ్రామీణ లింకు రోడ్లు అద్వానంగా తయారయ్యాయి .ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ రోడ్డను గురించి పట్టించుకున్న పాపాన పోలేదని వారు పేర్కొంటున్నారు. మనేరాంపల్లె నుంచి పెద్ద సింగన పల్లె వరకు, పెద్ద సింగనపల్లి నుంచి మదిరేపల్లె వరకు, మనేరాంపల్లె నుంచి క్రీస్తు రాజపురం హైవే రోడ్డు వరకు, చల్లబసాయపల్లె నుంచి రామాపురం వరకు, రామాపురం నుంచి జాతీయ రహదారి వరకు, చిన్న సింగనపల్లె నుంచి మనేరాంపల్లె వరకు, చిన్నసింగనపల్లె నుంచి పెద్దసింగనపల్లె వరకు ఇలా గ్రామీణ ప్రాంత రోడ్లు చాలా అధ్వానంగా తయారయ్యాయని ఆయా గ్రామనికి చెందిన ప్రజలు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం కూడా 10 నెలలు దాటుతున్న రోడ్లు మరమ్మతులు చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. కొన్ని గ్రామాలలో రోడ్డు పక్కన ఉన్న పొలాల రైతులు రోడ్డును ఆక్రమిస్తూ చిన్న బాటలా తయారు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలు దఫాలుగా అధికారు లకు తెలిసిన పట్టించుకున్న పాపన పోలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని వచ్చే వర్షాకాలానికి ముందుగానే గ్రామీణ ప్రాంత రోడ్లు వేయాలని ఆయా గ్రామనికి చెందిన ప్రజలు తెలియజేస్తున్నారు.



# వేముల గంగమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

వేముల మేజర్ న్యూస్ వేముల మండలం గొందిపల్లి గ్రామానికి చెందిన వేముల. గంగమ్మ(70 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారుడు ఓబులేసు, కుమార్తెలు లక్ష్మీదేవి, నారా యణమ్మ, శ్యామల, కోడలు లక్ష్మీదేవి, అల్లుళ్ళు సుబ్బారాయుడు, సుధాకర్, నారాయణ స్వామి, మనవడు గణేష్, మనవరాళ్లు నిరోషా, శ్వేతలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్ర దానంపై అవగాహనా కలిగి 7093204537 లేదా 9866727534లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధ పడుతుంది ఇద్దరు అంధులకు చూపు ఇచ్చిన వారవుతారని కావున ఈ బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# కమ్యూనికేషన్‌కి మూలం స్వరం

## నేడు ప్రపంచ స్వర దినోత్సవం




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రపంచ స్వర దినోత్సవం అనేది ప్రపంచవ్యాప్తంగా వార్షిక కార్యక్రమం. ఇది ఏప్రిల్ 16న స్వర దృగ్విషయాన్ని జరుపుకోవడానికి అంకితం చేయబడింది. ప్రజలందరి దైనందిన జీవితాల్లో స్వరం యొక్క అపారమైన ప్రాముఖ్యతను ప్రదర్శించడం దీని లక్ష్యం. ప్రభావవంతమైన మరియు ఆరోగ్యకరమైన కమ్యూనికేషన్ లో స్వరం ఒక కీలకమైన అంశం, ప్రపంచ స్వర దినోత్సవం స్వర సమస్యలను నివారించడం, వికృతమైన లేదా అనారోగ్య కరమైన స్వరాన్ని పునరుద్ధరించడం, కళాత్మక స్వరానికి శిక్షణ ఇవ్వడం మరియు స్వరం పనితీరు అనువర్తనాన్ని పరిశోధించడం వంటి వాటి అవసరాన్ని ప్రపంచవ్యాప్త అవగాహనలోకి తెస్తుంది. వ్యాపారం లేదా ఆనందం కోసం తమ స్వరాన్ని ఉపయోగించే వారందరూ తమ స్వరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం నేర్చుకోవడానికి, సహాయం మరియు శిక్షణను ఎలా పొందాలో తెలుసుకోవడానికి మరియు స్వరం పై పరిశోధనలకు మద్దతు ఇవ్వడానికి ప్రోత్సహించడం ప్రపంచ స్వర దినోత్సవం లక్ష్యం. వైద్యం, స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ, సంగీతం, భౌతిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రం, ధ్వనిశాస్త్రం , కళ మరియు జీవశాస్త్రం వంటి అనేక విభాగాలలో స్వర ఉత్పత్తిని అధ్యయనం చేసి వర్తింపజేస్తారు . స్వరం యొక్క ప్రాముఖ్యత మరియు స్వర సమస్యల పట్ల అప్రమత్తత గురించి ప్రజలలో అవగాహన పెంచడం అనే ప్రధాన లక్ష్యాలతో ఏప్రిల్ 16న ప్రపంచ స్వర దినోత్సవం స్థాపించబడింది. ఈ వేడుక 1999లో బ్రెజిలియన్ నేషనల్ వాయిస్ డేగా బ్రెజిల్‌లో ప్రారంభమైంది. ఇది డాక్టర్ నెడియో స్టెఫెన్ అధ్యక్షతన 'సోసిడేడ్ బ్రసిలీరా డి లారింగోలోజియా ఇ వోజ్ - బ్రెజిలియన్ సొసైటీ ఆఫ్ లారింగాలజీ అండ్ వాయిస్ అనే పూర్వ సంఘానికి చెందిన వైద్యులు, స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజిస్టులు మరియు గాన ఉపాధ్యాయుల మిశ్రమ చొరవ ఫలితంగా జరిగింది. ఈ బ్రెజిలియన్ చొరవను అర్జెంటీనా మరియు పోర్చుగల్ వంటి ఇతర దేశాలు అనుసరించాయి. మరియు బ్రెజిలియన్ నేషనల్ వాయిస్ డే అంతర్జాతీయ వాయిస్ డేగా మారింది. యునైటెడ్ స్టేట్స్‌లో, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఓటోలారిన్జాలజీ - హెడ్ అండ్ నెక్ సర్జరీ 2002లో ఈ వేడుకను అధికారికంగా గుర్తించింది మరియు ఆ సంవత్సరంలో ఈ కార్యక్రమానికి 'వరల్డ్ వాయిస్ డే' అనే పేరు వచ్చింది. 2012లో ముగ్గురు వాయిస్ పరిశోధకులు, ప్రొఫెసర్ జోహన్ సండ్‌బర్గ్ (స్వీడన్), ప్రొఫెసర్ టెకుమ్సే ఫిచ్ (ఆస్ట్రియా), మరియు డాక్టర్ ఫిలిపా లా (పోర్చుగల్) అనేక దేశాల నుండి వాయిస్ నిపుణులను ఆహ్వానించి, ప్రపంచ వాయిస్ దినోత్సవ వేడుకల కోసం ఒక అంతర్జాతీయ వెబ్‌సైట్ సమూహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వెబ్‌సైట్‌ను ప్రొఫెసర్ జోహన్ సండ్‌బర్గ్ మరియు డాక్టర్ గ్లాసియా లైస్ సలోమావో (బ్రెజిల్) సమన్వయం చేశారు. ప్రస్తుతం ఈ బృందంలో 66 మంది సభ్యులు ఉన్నారు, వారు తమ దేశాలలో ప్రపంచ వాయిస్ దినోత్సవం కోసం కార్యక్రమాలను ప్రారంభించి, సమన్వయం చేయడంలో సహాయపడతారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను మారా బెహ్లౌ, థేస్ వైయానో మరియు మౌరో ఆంద్రియా సమన్వయం చేస్తున్నారు. 2018 లో 50 దేశాలలో దాదాపు 600 కార్యక్రమాలు జరిగాయి.

# రెండవ రోజు వాటర్ డెమో ద్వారా అవగాహన



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వాటర్ డెమో ద్వారా ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షార్ట్ బ్రాంచ్, లాంగ్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, ట్రిపుల్ పర్పస్ నాజిల్, డిఫ్యూజర్ బ్రాంచ్, రివాల్వింగ్ బ్రాంచ్, ఫోమ్ బ్రాంచ్ తదితర వాటితో వాటర్ డెమో నిర్వహించి, ప్రజలకు వాటి పనితీరును గురించి వివరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

కలసపాడు :మేజర్ న్యూస్ : మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పాముri బాలిరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి బద్వేల్ తెదేపా నేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరై పెళ్లికూతురు అన్న పూర్ణిమ చేతులు మీదుగా తాంబూలాన్ని స్వీకరించి ఆశీర్వదించింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు, కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపవరం వెంకట రామిరెడ్డి, ఎల్ఐసి నారాయణరెడ్డి, వెంకటేశ్వర వైన్స్ యజమాని పాలకొలను రమణారెడ్డి, రాజుపాలెం యువనాయకుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి, నీటిపన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన మంగళవారం అన్ని సచివాలయంల అడ్మిన్, అమెనిటి, వెల్ఫేర్ సెక్రటరీలతో ఆస్తి, నీటిపన్ను వసూళ్ల గురించి సచివాలయం వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2025 - 2026 సంనకు ఆస్తి పన్ను పూర్తి మొత్తం చెల్లించిన వారికి ప్రభుత్వం కల్పించిన 5 శాతం పన్ను రాయితీ గురించి పాత బకాయిలు ఏక కాలంలో చెల్లించిన వారికి వడ్డీ మొత్తంలో 50/ శాతం రిబేటు గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిచే ఆస్తి పన్ను కట్టించాలన్నారు. అనధికార కొలాయిలను రెగ్యులర్ చేయిస్తూ నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.నిర్దేశించిన సమయంలో కచ్చితంగా వసూలు చేయాలన్నారు. విధుల యందు నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో రెవెన్యూ అధికారి మునికుమార్ సచివాలయం నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# నగరిగుట్ట ప్రాంతంలో నాకాబంది

## ఒక ఆటో 16 ద్విచక్ర వాహనాలు సీజ్

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ రమణ, ఎస్సైలు నారాయణ , విష్ణు ట్రాఫిక్ ఎస్ఐలు పట్టణంలోని నగరి గుట్ట పలు కాలనీల నందు పోలీస్ సిబ్బందితో సమాచారం మేరకు అనుమానితుల ఇండ్లను, గడ్డివాముల ప్రదేశాల నందు గాలింపు చర్యలు నిర్వహించగా సరైన పత్రాలు లేనటువంటి ఒక ఆటో 16 ద్విచక్ర వాహనాలను అధికారులు అదుపులో తీసుకొని సీజ్ చేయడమైనది పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంత జీవనం గడపాలని ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనుమానితులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామకృష్ణారెడ్డికి సేవ పురస్కారం



కలసపాడు: మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామానికి చెందిన వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవలకు గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవారత్న పురస్కారం వరించింది. బాపట్ల జిల్లా చీరాలలోని కృతి ఫౌండేషన్ సంస్థ గత 15 ఏళ్ళుగా నిర్విరామంగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ని గుర్తించి ఈ పురస్కారాన్ని అందించింది. ఈ అవార్డు తన బాధ్యతను పెంచేలా, తన సేవలను నిబద్ధతతో చేసేలా ఉందని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.. ఈ అవార్డు రావడం పట్ల సంస్థ శ్రేయాభిలాషులు హర్షం వ్యక్తం చేశారు

# టిడ్కో గృహాలను పరిశీలించిన జనసేన కోఆర్డినేటర్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణ శివారులలోని గల టిడ్కో గృహాలను జమ్మలమడుగు నియోజకవర్గం జనసేన కోఆర్డినేటర్ మన జగదీష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నెలరోజుల క్రితం కూడా తాను ఈ గృహాలను సందర్శించాలని అప్పట్లో మిగులులో ఉన్న రోడ్లను నివేదికను సిద్ధం చేసి మున్సిపల్ కమిషనర్ కి అందించినట్లు తెలిపారు. దాని ప్రకారమే మున్సిపల్ కమిషనర్ స్పందించి సంబంధిత పనులు అన్నిటినీ పూర్తి చేసి లబ్ధిదారులకు అందించనున్నామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం రోడ్లు మరియు మంచినీటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రిలు నారాయణ టెక్కో కార్పొరేషన్ చైర్మన్ అజయ్ వర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు వేయించాడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గృహాలను అధికారికంగా అందజేయం ఉన్నట్లు వెల్లడించారు.



# ప్రజల ఆస్తులకు భద్రత తప్పనిసరి

## పెండ్లిమర్రి సి.ఐ. చల్లని దొర ఉద్ఘాటన

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని పెండ్లిమర్రి,, వెల్లటూరు, నంది మండలం గ్రామాలలోని ఆయా శాఖల బ్యాంకులను సోమవారం నాడు పెండ్లిమర్రి ఇన్స్పెక్టర్ చల్లని దొర సందర్శించి అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సంపాదించుకున్న దానిలో అంతో ఇంతో ఇంటిలో ఉంచుకోకుండా దొంగల భయంతో బ్యాంకులలో భద్రంగా ఉంటుందనే నమ్మకంతో దాచుకోవడం జరుగుతుందని, కానీ వారి నమ్మకానికి భద్రత లేకుండా పోతుందని కాబట్టి వారి ఆస్తులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీపై,, మాపై ఉందని కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో సి.సి. కెమెరాల ఆవశ్యకత ఎంతైనా ఉందని, లేని చోట వాటిని ఏర్పాటు చేసుకోవాలని, ఏ.టీ.ఎంల వద్ద ఖచ్చితంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని,, అలారంలు సక్రమంగా పని చేస్తున్నాయా? లేదా ? అని తనిఖీ చేస్తూ, ప్రస్తుతం వినూత్న రీతులలో జరుగుతున్న చోరీలపై అవగాహన కల్పించారు.

# డిఎస్సీ పై చేసిన మొదటి సంతకం హామీ అమలు చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో నిరుద్యోగ భ్యర్థులకు అధికారంలోకి రాగానే డీఎస్సీ పై మొదటి సంతకం చేస్తామని నోటిఫికేషన్ వదిలి నియామక ప్రక్రియలు చేపడతామని హామీ ఇచ్చి నేటికీ ఎనిమిది నెలలు అవుతున్నా ఆ హామీ ఏమైందని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్ విశ్వనాథ్ లు తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు డివైఎఫ్ఐ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులు ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తే ఈ ప్రభుత్వం అయిన డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇస్తుందేమోనని ఆశపడితే అది ఆవిరిగిగా మిగిలిపోయింది అన్నారు. అధికారం లోకి రాగానే డీఎస్సీ పై మొదటి సంతకం చేసి నియామకాలు చేపడతామని హామీ ఇచ్చి గడిచిన ఎనిమిది నెలల్లో ఇంతవరకు ఇదిగో డీఎస్సీ అదిగో డిఎస్సి అని చెప్పేసి నిరుద్యోగుల్ని వూరిస్తున్నారు తప్ప నోటిఫికేషన్ ఇవ్వడంలేదని అన్నారు. మొదటి సంతకం చేసిన డీఎస్సీపై ఇంతవరకు ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ప్రశ్నించారు. ఒకవైపు విద్యాశాఖ మంత్రి గారు నెక్స్ట్ విద్యా సంవత్సరానికి స్కూలుకి వెళ్లేసరికి ఉపాధ్యాయులను కూడా నియామకాలు చేపట్టి మనం పంపిస్తామని చెప్పారు కానీ మరోవైపు నోటిఫికేషన్ ఇవ్వకుండా నియామకాలు ఏ విధంగా చేపడతారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులుకు ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు చేపట్టాలని తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు.



# విత్తన దుకాణాలను పత్తి విత్తనాలు లైసెన్సులను పరిశీలన

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండలంలోని విత్తన దుకాణాలను ముఖ్యంగా పత్తి విత్తనాలు అమ్ముతున్నటువంటి దుకాణాలను కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీస్ గుంటూరు నుండి బృందం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా విత్తన దుకాణాల లైసెన్సులను పరిశీలించి వివిధ రకముల మరియు కంపెనీలు పత్తి విత్తనాలను హెచ్‌టి కాటన్ స్ట్రిప్స్ ద్వారా వాటి నాణ్యతను పరీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆయిల్ సీడ్స్ బక్క ప్రభాకర్ మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ శివశంకర , జిల్లా ఆఫీస్ నుండి అగ్రికల్చర్ ఆఫీసర్ టెక్నికల్ గోవర్ధన్, పులివెందుల మండల వ్యవసాయ అధికారి జి నాగలక్ష్మి పాల్గొనడం జరిగినది.

# కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్

## ముస్లిం వైకాపా నాయకులు




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ముస్లింల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, కేంద్ర ప్రభుత్వం వక్స్ బోర్డు బిల్లులను వెనక్కి తీసుకోవాలని, ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. మంగళ వారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముస్లిం నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్బాషా, ముత్తవళీలు బాషా హమీద్, షబ్బీర్, అక్బర్, నూర్, మురారి చింతల సర్పంచ్ బాబా హుస్సేన్, కో ఆప్షన్ ఎంపీటీసీ రజాఖ్ బాబావలి, బాదుల్లా, ఇలియాజ్ తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోఢీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తుఅన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను గాయపరుస్తున్నట్లు ఉందన్నారు. లౌకిక వాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపిలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ముస్లిం ప్రజల ఆందోళనకు గురి చేస్తున్న వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి రాష్ట్ర ముస్లిం సంఘాలు సమాజం రుణపడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి కాలనీ వల్లి, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## పెండ్లిమర్రిలో నాకా బందీ

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని వెల్లటూరు గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన నాకాబందీలో పెండ్లిమర్రి వి.ఎన్ .పల్లి పోలీసు వారు సంయుక్తంగా ఉదయం 6గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించిన దాడులలో ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ చల్లని దొర తెలిపారు.

## సుందరయ్య కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన సీఐ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలో మంగళ వారం వేకువ జామున పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, కాశినాయన ఎస్సై హనుమంతులు సుందరయ్య కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను పరిశీలించి పది ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎవరైనను అనుమానిత వ్యక్తు లుగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రాంతంలో ఘర్షణలు, అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడినను మట్కా జూదం వంటి కార్యక్రమాలను నిర్వ హించినను కఠిన చర్యలు తప్పవని సీఐ తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ దుర్గ మోహన్ రెడ్డి, కానిస్టేబుల్‌లు రవితేజ, బాష, దాదావలి దుగ్గిరెడ్డి, శేఖర్, బాల రంగయ్య పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఏజెన్సీ వద్దు - ఆప్కాస్ ముద్దు : సీఐటీయూ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఆప్కాస్‌ను రద్దు చేస్తే ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆప్కాస్ వ్యవస్థను రద్దుచేసి పొరుగు సేవల సిబ్బందిని ప్రైవేటు ఏజెన్సీలకు కట్ట బెట్టే చర్యలు వెంటనే విడనాడి పారిశుధ్యం, ఇంజనీరింగ్ మరియు ఎన్.ఎం.ఆర్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షుడు జి. ఏసుదాస్,కార్యదర్శి దాసరి.విజయ్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి శేఖర్, నాగన్న సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. ప్రస్తుతం అప్కాస్ ను రద్దుచేసి ప్రవేట్ ఏజెన్సీలకు ఇవ్వాలనే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు.కనుక ఆప్కాసు, ప్రైవేటు ఏజెన్సిలను రద్దు చేసి పర్మినెంట్ చేయాలని,అలాగే మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి,మినిమం 26వేల జీతం ఇయ్యాలని డిమాండ్ చేశారు.2008నుండి అమలులో ఉన్న మినిమం టైమ్ స్కేల్ అమలు సరికాదంటూ కూటమి ప్రభుత్వం జీఓ నెం.2 విడుదల చేయటం దుర్మార్గమన్నారు. 1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్న 1 శాతం మార్జిన్ తో పని చేస్తున్న ప్రభుత్వ రంగ ఆప్కాస్ ను రద్దుచేసి 4శాతం మార్జిన్ ఇచ్చేలా ప్రయివేటు




కాంట్రాక్టర్ల ద్వారా ఉద్యోగులను నియమించేలా తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ విధానంలో ఉంటే కార్మికులకు, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు వచ్చే పరిస్థితి లేదని 100కోట్ల పిఎఫ్‌లు బకాయిలను ఎగ్గొట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయక అనారోగ్యం పడిన వారు చికిత్స పొందలేక చనిపోయిన వారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఆప్కాస్ ను రద్దు చేయడమంటే 2.40 లక్షల మంది కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడమే అన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తమ జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్, నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, శివ, చంటి, పుల్లయ్య, నటరాజు, సుధీర్, పుల్లయ్య, ఎస్సయ్య, రాజేష్, పుల్లమ్మ, ప్రభావతి,వెంకట లక్ష్మీ,జయలక్ష్మి, లక్ష్మి, తిరుపలమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



## వైవీయూలో ప్రపంచ కళా వేడుకలు

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ లలితకల విభాగంలో ప్రముఖ చిత్రకారుడు 'లియోనార్డ్ డావిన్సీ' 574 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీ డీన్ ఆచార్య కె. గంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లియోనార్డ్ డావిన్సీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని చిత్రకళా రంగంలో ఉన్న అత్యద్భుతమైన పటిమ కారణంగా శాస్త్రవేత్త గాను, గణిత శాస్త్రవేత్త గాను, ఇంజనీర్ గాను,శిల్ప కారుడు, వృక్ష శాస్త్ర జ్ఞుడు, సంగీతకారుడుగా రాణించడం జరిగిందని తెలిపారు, నేడు సాంకేతిక అభివృద్ధిలో భాగమైన ఎన్నో విషయాలను లియోనార్డో శతాబ్దాలు ముందే తన స్కెచ్ లో శాస్త్రీయంగా శోధన చేసి పొందుపరిచారు. డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు మాట్లాడుతూ చిత్రాలు ఈనాటికి ప్రజల మనసులో చిరస్థాయిగా మిగిలి పోయాయని దాని కారణం అతను చూపిన అసమాన ప్రతిభ కొల మాన మన్నారు. ప్రతి చిత్రకళా విద్యార్థి లియానార్డో చిత్రాలను పరిశీలించి ప్రేరణగా తీసుకోగలిగితే భవిష్యత్తులో మంచి స్థాయిలో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జన్మదిన వేడుకను పురస్కరించుకొని ముఖ్య అతిథి, విభాగాధిపతి , అధ్యాపకులు అందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు విద్యార్థులు డావిన్సీ గురించి మాట్లాడారు. తర్వాత లియోనార్డో డావిన్సీకి సంబంధించి డాక్యు మెంటరీ చిత్రాన్ని డిపార్ట్మెంట్లో ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సి.హెచ్. వెంకటేష్ . బి చిన రాయుడు, బి వీరప్ప, ఎం. వాసవి, చంటి సూరి, డా. కె. ఒడ్డి శేఖర్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ వి. సుధాకర్, ఆఫీస్ సిబ్బంది లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థులకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి బాకరా పురం వైద్యాధికారి డాక్టర్:శాంతి కుమార్ ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య విద్యార్థులకు దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గున్యా, బొదకాలు వ్యాప్తి చెందుతాయి అని దోమ కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియ జేశారు. డాక్టర్: శాంతి కుమార్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు స్నానం చేసి ఉతికిన బట్టలు ధరించాలి అని, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో (హ్యాండ్ వాష్) శుభ్రపరుచుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని డాక్టర్: శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త లక్ష్మి ఆశా కార్యకర్తలు శిరీష,జ్యోతి. ప్రిన్సిపాల్ రవి కాంత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యమేల? డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం ఎందుకు చేస్తుందని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య తెలిపారు. మంగళవారం జమ్మలమడుగు స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ డిఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులు ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తే ఈ ప్రభుత్వం అయిన డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇస్తుందేమోనని ఆశపడితే అది ఆవిరిగిగా మిగిలిపోయింది అన్నారు. అధికారంలోకి రాగానే డీఎస్సీపై మొదటి సంతకం చేసి నియామకాలు చేపడతామని హామీ ఇచ్చి గడిచిన ఎనిమిది నెలల్లో ఇంతవరకు ఇదిగో డీఎస్సీ అదిగో డిఎస్సి అని చెప్పేసి నిరుద్యోగుల్ని వూరిస్తున్నారు తప్ప నోటిఫికేషన్ ఇవ్వడంలేదని అన్నారు. మొదటి సంతకం చేసిన డీఎస్సీపై ఇంతవరకు ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ప్రశ్నించారు.ఒకవైపు విద్యాశాఖ మంత్రి నెక్స్ట్ విద్యా సంవత్సరానికి స్కూలుకి వెళ్లేసరికి ఉపాధ్యాయు లను కూడా నియామకాలు చేపట్టి మనం పంపిస్తామని చెప్పారు.కానీ మరో వైపు నోటిఫికేషన్ ఇవ్వకుండా నియామకాలు ఏ విధంగా చేపడతారని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులుకు ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు చేపట్టాలని తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు.సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ పాల్గొన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

కలసపాడు మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవసాని ఆదిత్య రెడ్డి నియమితులైన సందర్భంగా ఆదిత్య రెడ్డికి మంగళవారం కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీ రాష్ట్ర వైఎస్ఆర్ సేవా దల విభాగ జాయింట్ సెక్రెటరీ కడప మాజీ ఆర్ట్స్ కళాశాల చైర్మన్ కొత్తపల్లి చంద్రబాలిరెడ్డి పూలమాల శాలువాతోసత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వారి కోసం అహర్నిశలు కృషి చేసి సహాయం చేసే పార్టీని రాబోయే కాలంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి మన రాష్ట్ర భవిష్యత్తును మరల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అప్పజెప్పాలని తెలిపారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రంగారెడ్డి, రంగారెడ్డి, బాల గురవయ్య పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు లేక తిప్పలు..!

## - ఇబ్బందులు పడుతున్న మహిళలు

దువ్వూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన దువ్వూరు లో మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారు.ఇది పేరుకే దువ్వూరు మండలం స్వచ్ఛభారత్ అంటే ఇదేనేమో అని ప్రజలు అంటున్నారు.మండల కేంద్రమైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. నిత్యం స్థానిక వాసులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆఫీసు పనుల మీద ప్రయాణల నిమిత్తం పనులపై వస్తుంటారు. మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పురుషులైతే మూత్రంకు వెళ్లాలంటే ఏదో ఒక చోట చాటుచేసుకుని మూత్రం వదులుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. స్త్రీల పరిస్థితి వర్ణనాతీతం. ఇప్పటికైనా మండల అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి దువ్వూరు లో మరుగుదొడ్లు నిర్మించాలని మండల ప్రజలు



కోరుతున్నారు. మండల కేంద్రమైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విజయవాడ సచివాలయంలో మంగళవారం రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభివృద్ధి పనులు గురించి చర్చిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ. వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ముక్తియార్, పరిశీలకుడు ప్రసాద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బద్వేలు రవి, చంద్రా తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా, అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి

## వైఎస్ఆర్సీపీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ కూటమి పార్టీ నాయకులు మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా చిన్నరంగపురం పరిధిలో గల పిల్లిగుట్టలో మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండు కుంటు న్నారు అని అక్రమ త్రవ్వకదారులపై కఠిన చర్యలు తీసుకోవా లని వైఎస్ఆర్సిపి యువజన విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్య క్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి,బాలక్క వెన్నపూస ప్రతాప్ రెడ్డి, రాజుల వివేకానంద రెడ్డి, రాజుల సుధీర్ రెడ్డి, వెన్నపూస రామ కేశవరెడ్డి పెద్ద రంగాపురం వైఎస్ఆర్సీపీ నాయకులు పులివెందుల తాసిల్దార్ నజీర్ అహ్మదుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వైఎస్ ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ చిన్న రంగాపురం సమీపం లో గల పిల్లిగుట్ట నుంచి అధికారుల అనుమ తులు లేకుండా రోజూ లక్షల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతుంది అని ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. అని నూతన గృహ నిర్మాణాలకు ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర ట్రిప్ ట్రాక్టర్‌కు సామాన్యుల చెంత రూ.2000ల నుంచి రూ.3000 వేల వరకు డబ్బులు కాజేస్తున్నారు అని అన్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహ రిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోం దని ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు విలువైన మట్టిని తరలిస్తున్నారు. అని మట్టి మాఫియా , రాళ్ల మాఫియా ఆగడాలకు అధికారులు అడ్డుకట్ట వెయ్యకపోతే వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని అన్నారు.

## నూతన సిఐ చాంద్ భాషను కలిసిన వైసిపి మైనార్టీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన చాంద్ భాషను పులివెందుల ముస్లిం మైనారిటీ నాయకులు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ రసూల్ ఇతర మైనా రిటీ నాయకులు ఆధ్వర్యంలో దుశాల్వతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సిఐ చాంద్ బాషా ముస్లిం మైనారిటీ నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ పలు విషయాలు వారితో మాట్లా డుతూ పులివెందుల పట్టణ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగ కుండా ప్రజల ప్రజా ప్రతినిధుల నాయకుల సహకారంతో ప్రజలకు సేవలు అందించే విధంగా అందుబాటులో ఉంటానని వారితో పలు విషయాలు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు



# దేవాలయాల ఆదాయాన్ని హిందువులకు మాత్రమే ఖర్చు పెట్టాలి

## హిందూ ధర్మ రక్షా వేదిక కన్వీనర్ రామకోటి రాజు

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలో మంగళవారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి బద్వేల్ హిందూ ధర్మ రక్ష వేదిక కన్వీనర్ రామకోటి రాజు మరియు సభ్యులు ఆర్డిఓ గారిద్వారా బహిరంగ లేఖను సమర్పించడం అయినది బద్వేలు పట్టణంలోని హిందువులు కులాలకు అతీతంగా రాజకీయ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి గారికి హిందూ ధర్మాన్ని కాపాడాలనిఅభ్యర్థన చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు హిందూ దేవాలయాలలో వచ్చే ఆదాయం పూర్తిగా హిందూ ధర్మానికే ఖర్చు పెట్టాలని అలాగే ప్రతి సంవత్సరం జమా ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరుచున్నాము హరిజనవాడలలో మతమార్పిడి ఎక్కువగా జరుగుతున్న కారణంగా ఈ సంవత్సరం దేవాదాయ శాఖ టీటీడీ లపై వచ్చే ఆదాయం పూర్తిగా హరిజనవాడలలో దేవాలయాలు నిర్మించే దానికి ఖర్చు పెట్టాలని కోరుచున్నాము. ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క పైసా కూడా ఏ మతానికి ఖర్చుపెట్టకూడదని కేవలము పేదల కొరకు రాష్ట్ర అభివృద్ధి కొరకు మాత్రమే ఖర్చు పెట్టాలని కోరుచున్నాము. 21 రోజులలో ప్రభుత్వం దీనిపై చర్య తీసుకోవాలని అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ పోరాటం చేస్తామని సవినయంగా మనవి చేస్తున్నాము. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ రామకోటి రాజు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి సుభాష్‌కుమార్ బద్వేలు ఉపాధ్యక్షులు దద్దమ్ వెంకటేశ్వర్లు గోపవరం విహెచ్ పి అధ్యక్షులు పత్తిపాటి నరసింహులు , కార్యదర్శి పిట్ట వేణుగోపాల్ యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షురాలు కటారు కిరణ్ కుమారి కార్యదర్శి ముఖం శ్రీనివాసులు సీనియర్ నాయకులు కొప్పాల నరసింహులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగమే బలహీన వర్గాలకు రక్షణ

### నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా.ఎం.వెంకట స్వామి

కడప (మేజర్ న్యూస్) భారత రాజ్యాంగమే బలహీన వర్గాలకు రక్షణ అని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి అన్నారు మంగళ వారం బెంగళూరు లోని ఆ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్ డి అజయ్ ప్రసన్న, ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి ఫణీంద్ర కుమార్ లతో కలిసి ఆయన సమావేశంలో పాల్గొన్నారు. నవ భారత నిర్మాత, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, ప్రపంచ మేధా వి, అంటరానితనం వివక్ష ల పై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డా బాబా సాహెబ్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకుని ఆదిశగా పని చేయాలని సూచిం చారు.ప్రతి మనిషికి ఒకే విలువ ఉండాలనే ఆకాంక్షతో, ఆ విలువల సాధనలో అగ్రస్థానంలో ఉండి పోరాడిన యోధుడు, ప్రజ్ఞాశీలి, మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. డారు.అయ న జీవితంలో తాను




స్వయంగా అనుభవించిన అంటరానితనం- వర్ణ వివక్ష వంటి సామాజిక రుగ్మతలపై జరిపిన ఉద్యమాలు, పోరాటాలు, ఆయ నచేసినఅధ్య యనాన్ని,ఆలోచన లను ప్రయోగా త్మకంగా పరిశీలిం చి భారత సమాజం గురించి ఆయన లోతుగా అధ్యయనం చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం ఆయన గొప్ప తనానికి నిదర్శనమని అన్నారు

# వైవీయూ. పీజీ. సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

## తనిఖీ చేసిన రిజిస్ట్రార్, సిఈ

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యా లయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎం.ఏ.ఎం. కామ్, ఎం.ఎస్సీ, ఎం.పీ. ఈ.డీ,. ఎం.సీ,ఏ) నాలుగో సెమిస్టర్, ఎం.ఎస్సీ. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ పరీక్షలు మంగళవారం విశ్వవిద్యాలయ ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ భవనంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను కుల సచివులు ఆచార్య పి.పద్మ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఆచార్య కె. ఎస్ వి కృష్ణారావు తో కలసి తనిఖీ చేశారు. పలువురి విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. నిర్వహణలో ఇబ్బందుల గురించి ఆరా తీశారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించా లని అధికా రులకు సూచించారు. పరీక్షలు సూపరింటిండెంట్ ఆచార్య కాత్యాయని మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో 543 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఒకరు మాత్రమే గైర్హాజరయ్యారని తెలిపారు. నిర్వహణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష కేంద్రం అబ్జర్వర్లుగా డాక్టర్ ప్రమీల మార్గరేట్, డాక్టర్ రాఘవేంద్ర కేంద్రాన్ని నిత్యము పరిశీలించారు. పరీక్షల నిర్వహణ బాధ్యతల్లో అర్చనల్ చీఫ్



సూపరింటిడెంట్లు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ముని కుమారి, సిబ్బంది చంద్రమౌళి పాల్గొన్నారు.

## వాటికన్ సిటీకి చెందిన పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపు దూత నున్షియో లియో పోల్డ్ గిరిలి చిరు సత్కారం

### పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప

కడప, మేజర్‌న్యూస్ : కడప మెత్రాసనానికి,రోమన్ క్యాథలిక్ మిషన్ అధినేత రోమ్ నగరం,వాటికన్ సిటీకి చెందిన పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపు దూత నున్షియో లియో పోల్డ్ గిరిలి. మరియు తెలుగు కతోలిక ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల అంతోనిచే అభిషేకింపబడిన సగినాల పాల్ ప్రకాష్ బిషప్ ని పులివెందుల పునీత జోజప్ప దేవాలయం. పులివెందుల విచారణ గురువులైన రెవరెండ్ ఫాదర్ ఆరోగ్య స్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప మరియు సంఘ పెద్దలు దమయన్ రెడ్డి.ఎస్ చిన్నపరెడ్డి బి. భూషణం, ఏ. రాయపరెడ్డి, ఎక్సలెంట్ నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ టి .కుమార్. ఆర్.చిన్నపరెడ్డి,మాధవరెడ్డి, లాజర్, టి ఏసేపు,ప్రభాకర్, జి స్వామి దాసు, మేరీ దాసు,బి పేతురు,వి.మధు, కుమార్,జి ప్రసాదు,మరియు ఉపదేశి వి.బాబు పులివెందులవిచారణ తరుపున అభినందనలు తెలియజేసి, ఘనంగా పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు.

## ఎగువపల్లి గ్రామంలో - వనభోజన కార్యక్రమం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వం నుండి ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమం, శ్రీరామనవమి అనంతరం, ఫస్ట్ వారం మంగళవారం రోజు ఈ వనభోజన కార్యక్రమం అమలు చేస్తారు. ఆ గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ వనభోజన కార్యక్రమానికి వెళ్లి ఊరు బయట మామిడి వనం వద్ద అక్కడే ప్రతి ఒక్కరూ ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే భోజనాలు చేసుకుని ఆ గ్రామంలోని పెద్దలు పిల్లలు వారి బంధువులు అందరూ కలిసి ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమం గడుపుతారు. అనంతరం సాయంత్రం భజన కార్యక్రమంతో అక్కడి నుంచి బోనగంపలు ఎత్తుకొని ఈ భజన కార్యక్రమంతో ఆ గ్రామంలో చేరుకుంటారు. అనంతరం మళ్లీ ఒకరోజు ఆ గ్రామంలో పంది వేట కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ అడవికి వెళ్లి పంది పడినంత వరకు ఆ గ్రామంలోకి రారు పంది పడిన అనంతరం ఆ పందిని ఎత్తుకొని ఆ గ్రామంలో ఊరేగింపుగా చేసి అనంతరం ఆ పందిని కోసి ప్రతి ఇంటికి భాగాలు వేస్తారు. ఇలా వేటకు వెళ్లి పంది పడితే ఆ గ్రామంలో పాడిపంటలకు ఎంతో మంచి చేపడుతుందని ఆ గ్రామ పెద్దవారి ఆనవాయితీ ఆ ఆనవాయితి ప్రకారం ఇప్పటికీ ఆ గ్రామంలో ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎగువపల్లి గ్రామ పెద్దలు,ప్రజలు, మహిళలు, పిల్లలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఎదుగుదలకు క్రమశిక్షణ అవసరం



**కడప, మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మిక ఎదుగుదలకు క్రమశిక్షణ అవసరమని హైదరాబాద్‌కు చెందిన సేవా భారత్ కోఆర్డినేటర్ ఎస్ రవికుమార్ అన్నారు.మంగ్లవా రం "గ్రోవింగ్ లీడర్స్ ఎదుగుతున్న నాయకులు "అనే అంశం పై స్థానిక రాజారెడ్డి వీధిలో ఉన్న షాలోమ్ ప్రేయర్ హౌస్ లో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పి స్వామి దాసు ఆద్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల ఆధ్యాత్మిక జీవితానికి ఎలాంటి ఎదుగుదల అవసరం ,ఎలాంటి క్రమశిక్షణ భయభక్తులు అవసరం అనే విషయాన్ని గురించి చక్కగా మంచి దృశ్య రూపంలో చూపించా రు దేవుని వాక్యాన్ని పాటలను స్టోరీస్ ను ఎగ్జామ్పుల్స్‌ని చెప్పి కుటుంబ జీవితంలోనూ సంఘ జీవితంలోనూ మనకు ఎదురవు తున్న మన పిల్లలు లేదా సంఘం లోని పిల్లలకు మనం ఏ విధంగా చేయూత నివ్వాలిఅన్న అంశాల పైన క్షుణ్ణంగా వివరించి తెలియ జేశారు. ఈ కార్యక్రమం ద్వారా అనేకమంది వీ.బి.ఎస్ నడుపు తున్న టీచర్లు పిల్లలు ఉన్న కుటుం బంలోని తల్లులు సంఘ కాపరులు పాల్గొని దేవుని మహిమ పరిచారు ఈ కార్యక్రమం ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెన్నూరులోని పలు వీధుల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు టౌన్లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున పరిసర ప్రాంతాల్లోని నాగలకట్ట వీధి,పుల్లయ్య హౌస్,వనం వీధి,బాలికల పాఠశాల, రామాలయం వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి మంగళవారం తెలిపారు. నేడు(బుధవారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఆచార్యుల కాలనీలో పర్యటించిన సిపిఎం నాయకులు



**కడప టౌన్ - మేజర్‌న్యూస్ :** కడప నగరం 15వ డివిజన్ సరోజినీ నగర్ దగ్గర ఉన్న ఆచార్య కాలనీలో మౌలిక సమస్యలు బోగస్ పట్టాలు భూకబ్జాల పై మంగళవారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఆచారి కాలనీలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి ఏ రామ్మోహన్ మాట్లాడుతూ.. కడప నగరంలో 15వ డివిజన్లో ఉన్న ఆచార కాలనీ దాదాపు 30 సంవత్సరాల కిందట ఏర్పాటు అయిందని ఇప్పటికి కూడా అక్కడ మౌలిక వసతులు, రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్య పరిష్కరించడంలో పాలకులు, అధికార యంత్రాంగం విఫలం చెందారని ఆయన అన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్ల స్థలాలు దళారుల చేతిలో వున్నాయని, భూకబ్జాదారులు యదేచ్ఛగా అమ్ముకుంటున్నారని ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందని ప్రజలు సిపిఎం ప్రతినిధి బృందం దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి, క్రిస్టియన్ మైనార్టీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. కానీ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా కొంత మంది వ్యక్తుల దగ్గర పట్టాలు వున్నాయని ఆయన అన్నారు. ఇప్పుడు వాటిని కొంతమంది బినామీ పేర్లతో దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకుంటున్నారని వీటిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆచారి కాలనీ లో మౌలిక సమస్యలు బోగస్ పట్టాలు భూ కబ్జాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం నాయకులు దస్తగిరి రెడ్డి గోవిందు నరసింహ శేఖర్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా పై అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోనే మంగళవారం నందిపల్లి గ్రామంలో స్టాఫ్ డైరీ ఆఫ్ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ వున్నీసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు కలిగినటువంటి తల్లులకు డయేరియా లక్షణాలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి విరోచనానికి ఒక లీటరు త్రాగునీటిలో శుభ్రమైన పాత్రలో ఓఆర్ఎస్ ను బాగా కలిపి తాగించాలన్నారు. విరోచనాలు తగ్గే వరకు పిల్లలకు ఓఆర్ఎస్ ఇస్తూనే ఉండాలి. అతిసార వ్యాధితో బాధపడుతున్న రెండు నెలల నుండి ఆరు నెలల వయసుగల పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణంతోపాటు 10 ఎంజి జింక్ మాత్రలు వేయాలి. 14 రోజులపాటు రోజుకు ఒకసారి జింక్ మాత్రలు ఇవ్వాలి. అంతేకాకుండా తల్లులు వంట చేసేముందు, ఆహారం తినిపించేముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్, జింక్ మాత్రలు సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమాదేవి ఏఎన్ఎం నాగ స్వర్ణలత ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడు ముడుమాల వారి రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం చెంచయ్య గారి పల్లె లో మండల తెదేపా సీనియర్ నాయకుడు ముడుమాల పోలి రెడ్డి, లక్ష్మీదేవిల కుమార్తె విజయలక్ష్మి, చౌదరి రామక్రిష్ణారెడ్డి (మాజీ జడ్పిటిసి) లక్ష్మీదేవి (మాజీ ఎంపీపీ)ల కుమారుడు నారపరెడ్డి వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సన్ రెజ్ హాస్పిటల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఎంఎల్ఎన్ ఇన్ఫ్రా డెవల పర్స్ ఎండి పెరుగు వీరనారాయణ యాదవ్, మఠం వైకాపా అధ్యక్షుడు రత్న కుమార్ యాదవ్, మండల తెలుగుదేశం నాయకులు ఎస్సార్ శ్రీనివా సులరెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, ముడుమాల ఈశ్వర్ రెడ్డి, సాంబ శివారెడ్డి, పూజా శివ, ముడుమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి, నారా యణ యాదవ్, దస్తగిరి నాయుడు, వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ వినియోగ సిలిండర్లల అక్రమ వినియోగంపై తనిఖీ

### కడప విజిలెన్స్ అధికారులు - సివిల్ సప్లై అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ





**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప రీజనల్ విజిలెన్సు మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ జి .శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు వై.ఎస్.ఆర్.జిల్లా, పులివెందుల పట్టణము సుజాత సినిమా హాల్ వద్ద ఆర్.సతీష్ కుమార్ అనే వ్యక్తిచే నిర్వహించబడుచున్న అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్ (07 గ్యాస్ సిలిండర్లు) మరియు పులివెందుల పట్టణము నందు డి.వెంకట రామిరెడ్డి అనే వ్యక్తిచే నిర్వహించబడుచున్న గిరి రెస్టారెంట్ (08 గ్యాస్ సిలిండర్లు)ల యందు గృహ అవసరాల నిమిత్తం వాడు గ్యాస్ సిలిండర్లను అక్రమముగా వినియోగిస్తుండగా కడప విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్లై అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చెయడమైనది. ఈ తనిఖీలలో అక్రమముగా వినియోగిస్తున్న వివిధ ఏజెన్సీలకు చెందిన సుమారు 15 గ్యాస్ సిలిండర్లను పంచనామా ద్వారా జప్తు చేసి, వాటిని తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు తగు సంరక్షణలో ఉంచుకోవలసినదిగా కోరుతూ సిఎస్‌డిటి , పులివెందులకి అప్పగించడమైనది. ఈ పంచనామా ఆధారముగా 48 గంటల లోపల జాయింట్ కలెక్టర్, కడప కోర్టు నందు కేసు ఫైల్ చేయవలసినదిగా తనిఖీ అధికారులలో ఒకరైన సిఎస్‌డిటి, పులివెందులని కోరడమైనది పైన తెల్పిన ఆర్.సతీష్ కుమార్ మరియు డి.వెంకట రామిరెడ్డి అనే వ్యక్తుల మీద నిత్యావసర సరుకుల చట్టం,1955 మేరకు 6(ఏ)కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో విజిలెన్సు అధికారులైన నాయకుల నారాయనప్ప - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎం.శివన్న, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి.బాబు మోజెస్ - డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పులివెందుల సిఎస్‌డిటి అయిన సి .సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

### సగిలేరు డ్యామ్‌లో ఈత కొడుతూ విద్యార్థిని మృతి



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని కమలకూరు గ్రామానికి చెందిన చిట్టి బోయిన శివప్రసాద్ సుభద్ర దంపతుల కుమార్తె తేజస్విని 14 సం. తన తమ్ముడితో కలిసి మంగళవారం మధ్యాహ్నం సరదాగా వీపుకు క్యాన్ కట్టుకొని సగిలేరు డ్యామ్‌లో ఈత కొడుతూ క్యాన్ జారిపోవడంతో విద్యార్థిని నీటిలో మునిగిపోయింది ఇది గమనించిన తన తమ్ముడు సమీప పొలంలోని వ్యక్తిని కేకల ద్వారా పిలిచి తెలపడంతో అతడు డ్యామ్‌లోకి దిగి నీటిలో వెతికేసరికి అప్పటికే విద్యార్థిని మృతి చెందింది విద్యార్థిని స్వగ్రామంలోని జడ్పీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతోంది మృతిచెందిన విద్యార్థినికి అక్క తమ్ముడు ఉన్నారు తండ్రి బతుకుతెరువు కోసం ఉపాధి నిమిత్తం కువైట్ కు వెళ్లాడు చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న తండ్రి శివప్రసాద్ బోరున విలపిస్తూ స్వగ్రామానికి అంత్యక్రియల కోసం నేడు ఇంటికి వస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సంఘటన గ్రామంలో జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎల్లారెడ్డి పల్లెలో రీ సర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ

### తాసిల్దార్ శివరాం రెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం మండలం పరిధిలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే, గ్రామసభ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించిన రెవెన్యూ సిబ్బంది.రీసర్వే భాగంగా సెకండ్ పేస్ లొ సెలెక్ట్ చేసిన యల్లారెడ్డిపల్లి గ్రామం నందు తహసీల్దార్ శివరామిరెడ్డి, డిటి శ్రీకాంత్ మండల సర్వేయర్ వారి అద్వర్యంలో అవగాహన ర్యాలీ ,రీ సర్వే జరిగే సమయంలో ప్రజలు ఇంటి వద్దనే ఉండి వారి సమస్యలుపరిష్కరించుకునేందుకు అధికారులకు సహకరించాలని తాసిల్దార్ శివరామిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన

### ఆర్టీసీ బస్టాండ్ లో వాటర్ స్ప్రే ప్రదర్శన
### మైదుకూరు ఫైర్ ఆఫీసర్ ఇన్చార్జి భూమిరెడ్డి సత్యరాజు




**మైదుకూరు - మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మైదుకూరు అగ్నిమాపక సేవ శాఖ ఆధ్వర్యంలో వాటర్ స్ప్రే ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మైదుకూరు ఫైర్ ఆఫీసర్ ఇన్చార్జి భూమిరెడ్డి సత్యరాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవ శాఖ అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ప్రజలందరికీ అగ్నిమాపక ప్రమాదాల పట్ల అవగాహన తీసుకోవాలని జాగ్రత్తలు, వాటర్ స్ప్రే ద్వారా రివాల్ పిన్, త్రిబుల్ పర్పస్ నాజిల్, బ్రాంచ్ పలు రకాల వాటర్ స్ప్రే ను గాలిలోకి వదలడం వంటి ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ బస్టాండ్ డిప్యూటీ సూపరెంటెంట్ సరోజ హాజరయ్యారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్

### రికార్డులు లేని 111 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక బొలెరో క్యాంపర్ వాహనం స్వాధీనం
### రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్





**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుఝామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీల్లో రికార్డులు లేని 111 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక బొలెరో క్యాంపర్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్థులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

**కడప సబ్ డివిజన్ పరిధిలో..**

చిన్నచౌకు పి.ఎస్ పరిధిలోని వై.ఎస్.ఆర్ కాలనిలో 5 ద్విచక్ర వాహనాలు, గౌస్ నగర్ లో 2 ద్విచక్ర వాహనాలు, చింతకొమ్మ దిన్నె పరిధిలోని ఇందిరా నగర్ లో 5 , చెన్నూరు పరిధిలోని శాటిలైట్ సిటీ లో 2 , పెండ్లిమర్రి పరిధిలోని ఎల్లటూరు లో 5 , కమలాపురం సర్కిల్ కమలాపురం పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలు, ఒక బొలెరో క్యాంపర్ , ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. కడప తాలూకా పరిధిలోని తారకరామా నగర్ లో రికార్డులు లేని 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కడప వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, కడప తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు, చిన్నచౌకు సి.ఐ ఓబులేసు, కడప రూరల్ సి.ఐ చల్లని దొర, చెన్నూరు సి.ఐ కృష్ణారెడ్డి, చింతకొమ్మ దిన్నె సి.ఐ శంకర్ నాయక్, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, సబ్ డివిజన్ లోని ఎస్.ఐ లు, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. సిద్దవటం పరిధిలోని మాధవరం వన్ లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో ఒంటిమిట్ట సి.ఐ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో..**

ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్నా నగర్, ఈశ్వర్ రెడ్డి నగర్ లో నిర్వహించిన నాకాబందీ లో రికార్డులు లేని 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ రామకృష్ణా రెడ్డి, ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ గోవిందరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణంలోని ఎస్.ఐ లు, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

**మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో..**

మైదుకూరు అర్బన్ పి.ఎస్ పరిధిలోని వెంకటసుబ్బయ్య కాలనీ లో 9, ఒక ఆటో, పోరుమామిళ్ల పరిధిలోని సుందరయ్య కాలనీ 9, బద్వేలు అర్బన్ పరిధిలోని రిక్షా కాలనీ, సుందరయ్య కాలనీ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో రికార్డులు లేని 5 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. మైదుకూరు అర్బన్ సి.ఐ శ్రీహరి, రూరల్ సి.ఐ శివశంకర్, పోరుమామిళ్ల సి.ఐ శ్రీనివాసులు, బద్వేలు అర్బన్ సి.ఐ రాజగోపాల్, రూరల్ సి.ఐ నాగభూషణం, సబ్ డివిజన్ లోని ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

**జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో..**

జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 7 ప్రాంతాలలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. జమ్మలమడుగు అర్బన్ పరిధిలోని గూడెం చెరువు, రాజీవ్ నగర్ కాలనీ లలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో రికార్డులు లేని 43 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. జమ్మలమడుగు రూరల్ పరిధిలోని మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో శివారెడ్డి కాలనీ, కర్మలవారిపల్లి క్రాస్, దొమ్మరనంద్యాల గ్రామంలోని ఎస్.సి కాలనీ, ఎర్రగుంట్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఎర్రగుంట్ల పట్టణంలో రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టి.కోడూరు, సంకెపల్లి గ్రామంలో రికార్డులు లేని ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, జమ్మలమడుగు అర్బన్ సి.ఐ లింగప్ప, జమ్మలమడుగు రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి, కొండాపురం సి.ఐ మహమ్మద్ రఫీ, ఎర్రగుంట్ల సి.ఐ నరేష్ బాబు, ముద్దనూరు సి.ఐ దస్తగిరి, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్.ఐ లు, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

**పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో..**

పులివెందుల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిస్టియన్ లైన్, నాగరిగుట్ట, మంగళ కాలనీలలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సి.ఐ చాంద్ బాషా, రూరల్ సి.ఐ ఎన్.వి రమణ, ట్రాఫిక్ సి.ఐ హాజీవలి, వేముల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు, ఆర్కే వ్యాలీ, చక్రాయపేట, వేంపల్లి పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ లు, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 6 వతరగతి పరీక్ష తేదీ మార్పు

**కడప, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశా లలలో 2025 26 విద్యా సంవత్సరములో 6వ తరగతిలోనికి ప్రవేశమం కొరకు,ప్రవేశపరీక్ష తేదీ 20.04.2025 నుండి 21.04.2025 నకు మార్చ బడినది వై.యస్.ఆర్ జిల్లాలోని మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025 2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతి లో విద్యార్థులను నేర్చుకొనుటకై తేది 20.04.2025 (ఆదివారం) జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ సందర్భంగా తేది 21.04.202.5 వకు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచు న్నవో ఆ పాఠశాలల యందే 21.04.2025 న ఉదయం 10.00 గంటల నుండి నుండి 12 గంటల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజడుకా వాలని విద్యార్థులు హాల్ టికెట్స్‌ని సంబంధిత వెబ్‌సైట్స్ వందు డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, డాక్టర్ యస్.షంషుద్దీన్ తెలిపారు.

## తిరుపతిలో 17వ ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరం లోని వెంకట సాయి ఇన్స్టిట్యూట్ నందు నిరుద్యోగులతో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలకు సంబందించిన కరపత్రాలు విడుదల చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మోడీ 2014 ఎన్నికల ముందు నిరుద్యో గులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు విడుదల చేసి 10 ఏళ్లలో నిరు ద్యోగమే లేకుండా చేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ప్రధానిగా ఎన్నికై 11 ఏళ్ళు అవుతున్న ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పైగా నిరుద్యో గులను నిలువున్న ముంచారని ఆయన మండిపడ్డారు.ఇటు రాష్ట్ర ప్రభుత్వం మేం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ విడుదల చేస్తాం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తాం,స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణను ఇచ్చి వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ మీ ద రోజుకో మాట మాట్లాడుతూ మాటలతో కాలయాపన చేస్తున్నారని, అదేవిధంగా వాలంటీర్ల కు రూ.10000 గౌరవ వేతనం ఇస్తామని హా మీ ఇచ్చి రెండు ఉగా దులు పోయిన వారి పై న కనీసం నోరు మెదపడం లేదని, కానిస్టేబుల్ అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తి చేసుకుని మెయిన్ ఎగ్జామ్స్ కోసం పడిగాపులు కాస్తున్నారని అదే విధంగా సచివాలయాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని వీటన్నిటిని భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండ కట్టే విధంగా నిరుద్యోగ సమస్యలపై యువత హక్కులపై పోరాడేందుకు మే 15 నుండి 18 వరకు అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.